**పత్రికా ప్రకటన:**

**01.01.2025**

# హైదరాబాద్ నార్త్ సిటీ వాసులకు శుభవార్త

**ముఖ్యమంత్రి నూతన సంవత్సర కానుకగా మేడ్చల్, శామీర్ పేట్ లకు మెట్రో పొడగించాలని నిర్ణయం**

**డీపీఆర్ సిద్ధం చేయవలసిందిగా సీఎం ఆదేశం : హెచ్ఏఎంఎల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి**

హైదరాబాద్ ఉత్తర భాగం నగరవాసుల మెట్రో రైల్ కల నెరవేరబోతోంది. హైదరాబాద్ నార్త్ సిటీ వాసులకు నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్యారడైజ్- మేడ్చల్ (23 కిలోమీటర్లు); జేబీఎస్- శామీర్ పేట్ (22 కిలోమీటర్లు) మెట్రో కారిడార్లకు డీపీఆర్ ల తయారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వెంటనే డీపీఆర్ లను సిద్ధం చేసి మెట్రో రైల్ ఫేజ్-2 'బి' భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించవలసిందిగా హెచ్ఏఎంఎల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డిని ఆదేశించారు. ఈ రోజు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ దానకిషోర్, హెచ్ఏఎంఎల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డితో ఈ రెండు కారిడార్లకు డీపీఆర్ తయారీ విషయంలో చర్చించి ముఖ్యమంత్రి ఈ కీలకమైన నిర్ణయం తీసుకున్నారు.

ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుండి తాడ్ బన్డ్, బోయినపల్లి, సుచిత్ర సర్కిల్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్ కు దాదాపు 23 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది; అదే విధంగా జేబీఎస్ మెట్రో స్టేషన్ నుండి విక్రంపురి, కార్ఖానా, తిరుమలగిరి, లోతుకుంట, ఆల్వాల్, బొల్లారం, హకీంపేట్, తూముకుంట, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్ పేట్ కు 22 కిలోమీటర్ల పొడవునా ఈ కారిడార్ విస్తరించి ఉంటుందని మెట్రో ఎండీ ముఖ్యమంత్రి గారికి వివరించారు. గత మల్కాజ్ గిరి యంపీ గా ఈ ప్రాంతం ట్రాఫిక్ సమస్యలపై, ఈ కారిడార్ ల రూట్ మ్యాప్ లపై తనకు మంచి అవగాహన ఉందని, అయినా రూట్ మ్యాప్ విషయంలో ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ శ్రీ ఈటెల రాజేందర్ కు కూడా వివరించి ఆయన సూచనలు, సలహాలను కూడా తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి మెట్రో ఎండీని ఆదేశించారు.

డీపీఆర్ తయారీని 3 నెలల్లో పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని సీఎం సూచించినట్టు ఎండీ చెప్పారు. మెట్రో ఫేజ్-2 'ఏ' భాగం లాగే 'బి' భాగాన్ని కూడా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల

జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్టు మెట్రో ఎండీ తెలిపారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఈ మేరకు వెంటనే డీపీఆర్ మరియు ఇతర అనుబంధ డాక్యుమెంట్ ల తయారీ చేపడుతున్నట్టు మెట్రో ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి వివరించారు.

**Media Release**
**January 01, 2025**

## Good news for the residents of Hyderabad North City

The Chief Minister has decided to extend the Metro to Medchal and Shameerpet as a New Year gift.

*The Chief Minister directs HAML MD Mr. NVS Reddy to prepare DPRs *

The dream of a Metro rail for the denizens of North Hyderabad is about to come true. As a New Year gift to them, Chief Minister Mr. Revanth Reddy has given the green signal for the preparation of Detailed Project Reports (DPRs) for the Paradise-Medchal (23 kilometers) and JBS-Shamirpet (22 kilometers) Metro corridors. He instructed HAML MD Mr. NVS Reddy to prepare the DPRs immediately and send them to the Government of India for approval as Metro Rail Phase-2 Part-'B'. Today the CM discussed with Principal Secretary, Municipal administration, Govt.of Telangana Mr. Danakishore and HAML MD Mr. NVS Reddy about preparation of DPRs for these two corridors.

The corridor from Paradise Metro Station to Medchal will cover approximately 23 kilometers, passing through Tadband, Bowenpally, Suchitra Circle, Kompally, Gundlapochampally, Kandlakoya, and the ORR exit.

Similarly, the corridor from JBS Metro Station to Shameerpet will cover about 22 kilometers through Vikrampuri, Kharkhana, Tirumalagiri, Lothukunta, Alwal, Bollaram, Hakimpet, Tumkunta, and the ORR exit, as explained by the Metro MD to the CM. The CM, recalling his past experience as MP of Malkajgiri regarding traffic problems of these areas and the route maps of these corridors, instructed the Metro MD to also consult the current Malkajgiri MP Mr. Eatela Rajender for his suggestions and advice before finalizing the alignment of the two metro corridors.

The MD mentioned that the CM has instructed him to complete the DPR preparation within three months and obtain state government approval. The CM has also directed that, like Phase-2 'A', Phase-2 'B' should be formulated as a joint venture project between the Central and State Governments. The CM has instructed that these proposals be sent for Government of India's approval. The Metro MD stated that the preparation of the DPRs and other related documents is being initiated accordingly.



నూతన సంవత్సరం సందర్భంగా గౌ.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని కలిసిన మెట్రో ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి.